Terms and Conditions of the E-Auction: 1.E-Auction is being held on "As is where is Basis" & "As is what is Basis" & "whatever there is Basis" & "Without recourse Basis" and will be conducted "online". 2. Bid increment amount shall be Rs 15,000 (Fifteen Thousand Only) for Reserve Price till 25 lakhs, Rs 25,000 (Twenty-Five Thousand Only) for Reserve Price above 25 Lakhs till 50 lakh, Rs 50,000 (Fifty Thousand Only) for Reserve Price above 50 Lakh till 1crore, Rs 1,00,000 (1 Lakh Only) for Reserve price Beyond 1 Crore. 3. The E-Auction will be conducted through M/s. C-1 India Pvt Ltd through Mr. Dharani Krishna- 9948182222 (Helpline No)s: Support Landline no+91 124 4302020 /2021/2022/2023/2024 | Support Mobile Nos.: +917291991124 /25 /26 and E-mail on support@baniauctions.com /andhra@c1india.com | with their web portal https://baniauctions.com 4.There is no encumbrance on the property which is in the knowledge of Secured Creditors. However, the intending bidders should make their own independent enquires regarding the encumbrances, title of property put on auction and claims/ rights/ dues/ affecting the property, prior to submitting their bids. In this regard, the E-Auction advertisement does not constitute and will not be deemed to constitute an commitment or any representation of Hero Housing Finance Limited. 5.The Authorized Officer / Secured Creditor shall not be responsible in any way for any third-party claims/ rights/ dues. The sale shall be subject to rules/ conditions prescribed under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002. The other terms and conditions of the E-Auction are published in the following website: www.herohousingfinance.com 6. For property details and visit to property contact to **Shekhar Singh/9711522275/ shekhar.singh@herohfl.com. / Prathmesh Tapase / 7304501990 / prathmesh.tapase@herohfl.com 7.** The prospective bidders can inspect the property on **13-August-2026** between 11.00 A.M to 2.00 P.M with prior appointment.

30 DAYS SALE NOTICE TO THE BORROWER/GUARANTOR/MORTGAGOR

The above-mentioned Borrower/Mortgagor/guarantors are hereby noticed to pay the sum as mentioned in Demand Notice under section 13(2) with as on date interest and expenses before the date of Auction failing which the property shall be auctioned and balance dues, if any, will be recovered with interest and cost from you.
For detailed terms and conditions of the sale, please refer to the link provided in **https://sust.herohomefinance.in/hero_housing/other-notice on Hero Housing Finance Limited (Secured Creditor's) website i.e., www.herohousingfinance.com**

Date: 18/07/2026 For Hero Housing Finance Ltd. Authorised officer
Place: Kadapa **Prathmesh Tapase / 7304501990 / prathmesh.tapase@herohfl.com**

NIWAS HOUSING FINANCE LIMITED

(Formerly, Niwas Housing Finance Private Limited)

Regd. Office: - A1, 6th Floor, Trade Star, Andheri Kurla Road, J B Nagar, Andheri (E), Mumbai – 400059.

POSSESSION NOTICE [Rule 8 (1) and (2)]

Whereas, The Authorized Officer of the Secured Creditor mentioned herein, under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest (Act), 2002 and in exercise of powers conferred under Section 13(12) read with (Rule 3) of the Security Interest (Enforcement) Rules, 2002 issued a demand notice calling upon the borrower(s) to repay the amount mentioned in the notice within **60 days** from-the date of receipt of the said notice.

The borrower(s) having failed to repay the amount, notice is hereby given to the borrower(s) and the public in general that the undersigned being the Authorized Officer of **NHFL** has taken possession of the property described herein below in exercise of powers conferred on him under sub-section (4) of section 13 of Act read with rule 8 of the Security Interest Enforcement) Rules, 2002 on the date mentioned against each property.

The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

The borrower(s) in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **NHFL** for the amount mentioned below and interest and other charges thereon.

Loan Account Number	Borrower(s) & Property Details	Amount & Date of Demand Notice	Date of Possession	Possession Status
LNRAJOHL-01240039838	**1.VEERA VENKATA SATYANARAYANA TOTAKURA (BORROWER) 2.RAMUDU TOTAKURA (CO-BORROWER) 3.PARVATI TOTAKURA (CO-BORROWER)**	**Rs. 6,44,384/- (Rupees Six Lakh FourtyFour Thousand Three Hundred EightyFour Only) DATE: 16-Apr-2026**	**15-Jul-2026**	**SYMBOLIC POSSESSION**

PROPERTY BEARING:- ALL THAT PIECE AND PARCEL OF THE PROPERTY BEARING EAST GODAVARI DISTRICT, BICCAVOLU SUB REGISTRAR, RANGAMPETA MANDAL, VEERAMPALEM GRAM PANCHAYAT AREA, VEERAMPALEM, R.S.NO.91/1; 3RD BLOCK, VACANT HOUSE SITE OF ANEXTENT OF 193 SQ.YDS NEAR DOOR NO.3-147 **BOUNDED** BY; EAST: PROPERTY LUGUBANTI VARALAKSHMI SITE 57'-0", SOUTH:PROPERTY VALLABHASETTI DASARADHUDU SITE 56'-0", WEST: PROPERTYSAGGURTHI SHIMARAJU SITE 56'-0" NORTH: GRAM PANCHAYAT CEMENT ROAD

LNKKNLAP-01250052738	**1.ALL KNOWN LEGAL HEIRS NAMELY SIVA ALLIMILLI (GUARANATOR) AND UNKNOWN LEGAL HEIRS OF DECEASED VEERABABU ALLIMALLI (BORROWER) , 2. SIVA ALLIMILLI (GUARANATOR)**	**Rs. 615514/- (Rupees Six Lakh Fifteen Thousand Five Hundred Fourteen Only) DATE: 16-Apr-2026**	**16-Jul-2026**	**SYMBOLIC POSSESSION**

PROPERTY BEARING:- ALL THAT PIECE AND PARCEL OF THE PROPERTY BEARING SY.NO: 160/4, SCHDULE-B, DOOR:NO:8-3,WB 0-6 G,PMEDAPADU GRAM PANCHAYATH,SAMARLAKOTA MANDAL, MEDAPADU B.O, EAST GODAVARI ANDHRA PRADESH - 533434. DESCRIBED HOUSE SITE AND HOUSE IN AN EXTENT OF 75.15 SQ.YDS, ALONG WITH EASEMENT RIGHTS ARE **BOUNDED** BY ITEM NO 1: 75.15 SQ.YDS. OF SITE 67.85 EAST : **2 ND ITEM** 32.10 FT WEST : SITE BELONGS TO RAILWAY 32.9 FT, SOUTH : JOINT WAY BETWEEN THIS PROPERTY AND ALLIMILLI VEERAVENKATA SATYANARAYANA PROPERTY SOME PART SITE SOME PART 18.3 FT NORTH : RAJA VEEDHI 19.0 FT **ITEM NO 2 :** EAST HOUSE BELONGS TO ALLIMILLI VENKATA RAMANA 32.10 FT, WEST 1ST ITEM 32.10 FT, SOUTH : SITE BELONGS TO ALLIMILLI VEERAVENKATA SATYANARAYANA 4.0FT, NORTH: RAJA VEEDHI 4.0 FT TOGETHER WILL ALL PRESENT AND FUTURE CONSTRUCTIONS, BUILDINGS AND SUPERSTRUCTURES.

Date: 18-07-2026 **Sd/- Authorized Officer**
Place: East Godavari, Andhra Pradesh **NIWAS HOUSING FINANCE LIMITED**

DECCAN POLYPACKS LIMITED

Regd. Office & Works : Plot No. A-40, Road No. 7, IDA Kukatpally, Hyderabad-37, Telangana.

**E

తెలంగాణ వారసత్వ సంపద బోనాలు

ప్రజాశక్తి కల్వకుర్తి : తెలంగాణ వారసత్వ సంపద బోనాలు వేడుక, తెలంగాణలోని ప్రతి ఇళ్లు పండుగ వాతావరణం లో ఆషాఢ మాసం అంతా వుంటుందని రాష్ట్ర శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు శ్రీ బ్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాహిత్య,కళా సంస్థ వజ్జల నిర్వహణలో లష్కర్ బోనాలు జాతర సందర్భంగా నాట్య గురువు లు శ్రీ వర్ల, వేద, నెహ్రూ నాయక్ శిష్య బృందం వలు శాస్త్రీయ జానపద నృత్యాలు ప్రదర్శించారు బాల కళాకారుడు హృతిక్ ఎల్లమ్మ వైభోగం ను నర్రెంచి మాపదులను ఆకట్టుకున్నారు సాయి పావని గొల్ల కృష్ణ ప్రకాష్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ కు ప్రత్యేక సంప్రదాయాలు పిండి వంటలు వున్నది గతం లో అంతగా గుర్తింపు పొందని పిండి వంటలు నేడు ప్రతి గల్లీలో పొద్దు లు వెలిశాయి అని చెప్పారు పాత పాటలు వింటే అమృతం తాగిన అనుభూతి కలుగుతుంది అని చెప్పారు బోనాలు జాతర లో తమ పాత్ర నిర్వహిస్తున్న వారిని సత్కారం చేయటం సమాజా నికి సన్నానం అని అభివర్ణించారు శివ స్వామి గీత ,నదా ఘటం బాలరాజు బోనం నేత్ర ,మురళీ కుమార్ లను బోనాలు బకాన్ అవార్డు తో సత్కరించారు వేదిక పై సంస్కార శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించగా శివ నరసింహన్ స్వామి వీర భోగ వసంత రాయలు గురుస్వామి ఈశ్వరయ్య బాల రాజా తదితరులు అతిథులుగా పాల్గొన్నారు సంస్థ అధ్యక్షులు లక్ష్మీ కార్యక్రమ నిర్వహణ చేశారు.

ధరణి అక్రమాలపై సమగ్ర విచారణకు 'సిట్'

- తాగునీటి సమస్యపై తక్షణమే చర్యలు
- నిరంతర విద్యుత్ సరఫరా అవసరం మేరకు కొనుగోలు
- మంత్రిమండలి నిర్ణయాలు వెల్లడించిన పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న మంత్రి పొంగులేటి

భూముల క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. 2020 అక్టోబర్ 29 నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మంత్రిమండలి వివరాలను మంత్రి పొంగులేటి విలేకరులకు వివరించారు.

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు చేసే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఒక్క నిమిషం కూడా విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. అందుకు అవసరమైన విద్యుత్తు డిమాండ్‌కు తగ్గట్టుగా కొనుగోలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. అన్ని ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని జాగునీటి అవసరాలకు కేటాయించాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రజాశక్తి మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నివుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని మంత్రివర్గం సూచించింది. అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, వాటిలో చేపట్టాల్సిన చర్యలను తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నెల 20న ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి జిల్లా ఇన్చార్జి మంత్రితో పాటు ఒక్కో సీనియర్ ఐఎఎస్ అధికారికి ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు.

ప్రభుత్వం చేపట్టే ఇంజినీరింగ్ పనుల భూసేకరణ, టెండర్లు, బిల్లుల చెల్లింపు విధివిధానాలన్నింటికీ ఒక యూనిఫైడ్ విధానాన్ని రూపొందించాలని కేబినేట్ నిర్ణయించింది. సివిల్ అధ్యర్థంలో టీటన్నింటి సమగ్ర సమీక్షకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సంస్థలో ట్రాన్సిజెండర్లను కో-ఆప్టెడ్ సభ్యులుగా నామినేట్ చేసేందుకు తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామపంచాయతీల నిధుల నిర్వహణకు సంబంధించి తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం గ్రామపంచాయతీలకు అందే నిధులను ట్రెజరీలో జమ చేసే విధానం ఉంది. ఈ నిబంధనను మార్చి సమీపంలో ఉన్న జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో ఈ నిధులను జమ చేసుకునేలా ప్రతిపాదించిన సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లో సవరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రతిపాదించిన మూసా హైస్పీడ్ రైల్ కారిడార్ అలైన్‌మెంట్లు, స్టేషన్ స్థానాలను ఆర్ అండ్ బీ విభాగం రాష్ట్ర క్యాబినెట్ కు తెలియజేసింది. శంషాబాద్ సమీపంలో రైల్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్-పుణె-ముంబైకి ఒక రూట్, హైదరాబాద్-బెంగళూరు మరో రూట్, హైదరాబాద్-అమరావతి-తిరుపతి-చెన్నై మరో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (దిన్న, జాతీశ్వరం) పూర్తి చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసే మంథని రిజిగొండ వద్దలో 45 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ పథకం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

దళిత క్రైస్తవ మహా గర్జన సభలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

మనువాదం కోసమే దళిత క్రిస్టియన్ల రిజర్వేషన్లు రద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

''ఒకే దేశం ఒకే మతం అంటున్నప్పుడు దేశంలో ఒకే కులం ఎందుకు ఉండకూడదు. మనుధర్మాన్ని అమలు చేయడం కోసమే దళిత క్రిస్టియన్లపై దాడి జరుగుతుంది. దళిత క్రిస్టియన్ల రిజర్వేషన్ల రద్దు కూడా అందులో భాగమే. దళితుల హక్కులు హరిస్తూనే అణగారిన వివరా లేనంకుంటే పోరాటాలు. సామాజిక తరగతుల పక్షాన దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు సన్నద్ధం అవుతుంది'' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సృతంత్రాలకి భంగం కలిగించే విధంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని, తక్షణమే అట్టి తీర్పును వెనక్కి తీసుకోవాలన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ లోని జి జె ఆర్ ఫంక్షన్ హాల్ లో రాజ్యాంగ హక్కుల సాధన సమితి, మహబూబ్ నగర్ పార్టన్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'దళిత క్రైస్తవ మహా గర్జన' సభలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ... మతం మారినా కులం అలాగే ఉంటుందని, కేవలం దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తేనే వారి రిజర్వేషన్లు తీసివేయడం ఏ రాజ్యాంగ సూత్రి అని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులకు అన్యాయం చేసేలా ఉన్న సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఎప్పుడూ అండగా ఉంటూనే వస్తు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వినోకుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత క్రైస్తవ గర్జన సభలు నిర్వహించాలన్నారు. దళిత క్రిస్టియన్ల కు వ్యతిరేకంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పును అడ్డుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కెవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వెలాల్ బాబు అన్నారు. చందూరు దళితుల ఈచ కోత దేశ ప్రజలను రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆ అమరుల త్యాగాల స్ఫూర్తితో పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల సాధన సమితి నాయకులు పాస్టర్ ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు కిట్టో గోపాల్, జిల్లా కార్యదర్శి వి రాములు, బి వెంకటయ్య, కడియాల మోహన్ , ఏనుగొండ రామస్వామి పాస్టర్లు ఉమ్మడి జిల్లా నాయకులు దళిత క్రైస్తవులు పాల్గొన్నారు

గుర్తించని ఓటర్లు 13.34 లక్షలు

- వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం

హైదరాబాద్ బ్యూరో : తెలంగాణలో వివిధ కారణాల వల్ల 13,34,829 ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకోలేదని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అందులో మరణించిన వారు 4,64,210, శాశ్వతంగా వెళ్లిపోయిన వారు 6,39,503, ఇప్పటికే నమోదు చేసుకున్న వారు 1,73,115, ఇతరులు 4,677 మంది ఉన్నారని తెలిపింది. 3.95 శాతం మంది ఓటర్ నమోదు ఫారాలను తీసుకోక పోవడం వల్ల వారిని గుర్తించడం సాధ్యం కాకపోవని ఎన్నికల సంఘం తెలిపింది. మొత్తం 3,38,26,421 ఓటర్లకు 100 శాతం ఓటర్ నమోదు ఫారాలు పంపిణీ చేయగా, అందులో 2,06,52,577 మంది ఓటర్ల సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం జరిగింది, 1,54,907 ఓటర్ నమోదు ఫారాల్లో అసమానతలు ఉన్నట్లు గుంపించామని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయని వారు వెంటనే వాటిని బీఎల్ఓలకు అప్పగించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసింది.

నీట్‌లో మెరిసిన సాంఘిక సంక్షేమ విద్యార్థులు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు (టిఎస్ఆర్‌జెసి-ఆర్ఇఐఎస్) మరోసారి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నాయి. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్-2026)లో గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, 333 మంది విద్యార్థులు ఎంబిబిఎస్, బిడిఎస్‌లో పాటు ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. నీట్- 2026 ఫలితాలు శుక్రవారం విడుదలైన సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... ఈ ఘన విజయం తెలంగాణ ప్రభుత్వం విద్యకు ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థుల జీవితాలను మార్చగలిగే శక్తి విద్యకే ఉందనే దృఢ విశ్వాసంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. విద్యార్థుల విజయం వెనుక వారి కఠోర శ్రమ, తల్లిదండ్రుల విశ్వాసం, అధ్యాపకుల అంకితభావం, ప్రిన్సిపాళ్ల నాయకత్వం, ఆకడమిక్ బృందాల నిరంతర పర్యవేక్షణ, అధికారుల సమన్వయం కృషి ఉన్నాయని కొనియాడారు. గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థుల భవిష్యత్తును తమ బాధ్యతగా భావించి పనిచేస్తున్నారని ప్రకంసించారు. వారి సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, అవసరమైన సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం నిరంతరం సహకరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈ అద్భుత ఫలితాల సాధనలో కీలక పాత్ర పోషించిన సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి విజయేంద్ర బోయి, సంస్థ కార్యదర్శి కంఠంపాటి శారద, జాయింట్ సెక్రెటరీ (అకాడమిక్) సక్కు నాయక్, అదనపు కార్యదర్శులు, అకడమిక్ విభాగం అధికారులు, ప్రాంతీయ సమన్వయ అధికారులు (ఆర్సిఓలు), నాన్-కోఆర్డినేటింగ్ అధికారులు, ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు, కోచింగ్ బృందాలు, బోధనేతర సిబ్బందిని మంత్రి అభినందించారు.

నోటీసు
మహారాష్ట్ర తెలాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 228/2025 in I.A. No.744/2022 in O.S. No. 41/2020
పిటీషనర్ :
Kurre Venkata Maha Lakshmi
..... పిటీషనర్/వారి ఎదిరి
Dirisala Seshamma and others
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To,
R3. Ramala Venkata Srinivasa Reddy, S/o Late Ranga Reddy. S.M.R. Vinay Classic, 304, Flat No. 6 & 8, Hi-Tech City Road, Opp. Google, Kondapur, Hyderabad, T.S.
పై నెందరు అనుల పిటీషనర్ పేరు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాగా నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆధరు చేస్తూ మీ పేరుకు కొరకు మీ. 29-07-2026 తేదీకి వాయిదా చేయడమైనది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపవలెను లేనిచో సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్పూనిచందునను.
(శ్రీ కోర్టువారి ఆజ్ఞమేరకు)
వాయిదాతేది : 29-07-2026
వి.విజయకుమార్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెలాలి. సెల్ : 9010201029

నోటీసు
మహారాష్ట్ర తెలాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 177/2025 in I.A. No.744/2022 in O.S. No. 41/2020
పిటీషనర్ :
Yeruva Naga Lakshmi
..... పిటీషనర్/ వస రెస్పాండెంట్ ఎదిరి
Kurre Venkata Maha Lakshmi (వారి)
.... రెస్పాండెంట్స్
To,
R3 : Ramala Venkata Srinivasa Reddy, S/o Late Ranga Reddy. S.M.R. Vinay Classic, 304, Flat No. 6 & 8, Hi-Tech City Road, Opp. Google, Kondapur, Hyderabad, T.S.
పై నెందరు అనుల పిటీషనర్ పేరు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాగా నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆధరు చేస్తూ మీ పేరుకు కొరకు మీ. 29-07-2026 తేదీకి వాయిదా చేయడమైనది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపవలెను లేనిచో సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్పూనిచందునను.
(శ్రీ కోర్టువారి ఆజ్ఞమేరకు)
వాయిదాతేది : 29-07-2026
ఎస్కె.ఖాదర్ హుస్సేన్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెలాలి. సెల్ : 98488 90533

నోటీసు
మహారాష్ట్ర తెలాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 225/2025 in I.A. No.744/2022 in O.S. No. 41/2020
పిటీషనర్ :
Lakkareddy Padmavathi
@ Ramala Venkata Padmavathi
..... పిటీషనర్/వస రెస్పాండెంట్ ఎదిరి
Kurre Venkata Maha Lakshmi (వారి)
.... రెస్పాండెంట్స్
To,
R4: Ramala Venkata Srinivasa Reddy, S/o Late Ranga Reddy. S.M.R. Vinay Classic, 304, Flat No. 6 & 8, Hi-Tech City Road, Opp. Google, Kondapur, Hyderabad, T.S.
పై నెందరు అనుల పిటీషనర్ పేరు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాగా నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆధరు చేస్తూ మీ పేరుకు కొరకు మీ. 29-07-2026 తేదీకి వాయిదా చేయడమైనది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపవలెను లేనిచో సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్పూనిచందునను.
(శ్రీ కోర్టువారి ఆజ్ఞమేరకు)
వాయిదాతేది : 29-07-2026
కె.శ్రీనివాస్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెలాలి. సెల్ : 9848775334



ఎఐ గ్రీన్ స్కిల్స్‌లో తెలంగాణకు కొత్త దిశ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

తెలంగాణ సాంకేతికత, లైఫ్ సైన్సెస్, స్టార్టప్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఫార్మా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం, 1ఎం1బి ఫౌండేషన్, మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో దేశంలోనే మొట్టమొదటి 'గ్రీన్ స్కిల్స్ అండ్ అప్లైడ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళికను సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆవిష్కరించారు. ఆగస్టు 2026 నాటికి కార్యకలాపాలు ప్రారంభించనున్న ఈ కేంద్రం ద్వారా దేశంలోనే తొలి గ్రీన్ స్కిల్స్ అండ్ అప్లైడ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య మానవ వనరులను తీర్చిదిద్దే కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా గ్రీన్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. మైక్రోసాఫ్ట్, 1ఎం1బి ఫౌండేషన్ వంటి ప్రపంచస్థాయి సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పరచుకున్న భాగస్వామ్యం రాష్ట్రాన్ని ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు.

మంథనిలో స్కిల్ డెవలెల మెంట్ సెంటర్

- భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
- మంత్రి శ్రీధర్‌బాబు హర్షం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (ఎన్‌ఎసి) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఆ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రహదారి, రోడ్లు, భవనాల (టిఆర్ఓఅండ్‌బి) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరులు తీర్చిదిద్దడంలో ఆ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో మన్నిన్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ కల్పించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కునున్నాయి.ఈ ప్రతిష్ఠాత్మక స్కాల్ సెంటర్‌ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రెవిన్యూ అధికారి-I/II కార్యాలయం
డెప్యూటీ కలెక్టర్ (రెవిన్యూ), హైదరాబాద్ (డిఆర్ఓ 21)
10వ అంతస్తు, క్రిస్టల్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500 001
జ్ఞాపిక నెం.14
[నిబంధనలకు 33(2) చదవండి]
రిజిస్ట్రేషన్ ఎక్ట్ లోని 22 ఎ ప్రకారమే ప్రచురణ ద్వారా
తుదితీర్పు నోటీసు
డెప్యూటీ కలెక్టర్ మరియు అప్పీలేట్ అథారిటీ, 10వ అంతస్తు, 25 మంది సిబ్బంది మరియు అధికారుల పని చేస్తున్న కార్యాలయం, 1903లోని రెండవ షెడ్యూల్, రూల్ 2 కింద నోటీసు.
RC/185/2026 07-07-2026
వెంకట శ్యామ్ వర్సెస్ మెట్రో వాటర్ అండ్ శ్యూరేజ్ బోర్డు మరియు ఇతరులు
లు
(సి.సి 1) మెట్రో వాటర్ అండ్ శ్యూరేజ్ బోర్డు, సి-9, 25 అంతస్తు, బంజారా గ్లాస్సీ అపార్ట్‌మెంట్, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500 034.
(సి.సి 2) శ్రీ చల్లా దేవేందర్, తండ్రి. శ్రీ రాంచారయ్య చల్లా, 2-127, అమీనాబేగ్ హౌస్‌బోర్డ్ వెనుక, కొండాపుర్, పిటిసి కొండాపుర్, మెదక్‌జిల్లా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521 228
(సి.సి 3) శ్రీ జనకోజి రావు, భర్త శ్రీ సునీల్, గంధం రెసిడెన్సీ, ఫ్లాట్ 3, సర్వే టౌన్‌షిప్స్ హైదరాబాద్, తెలంగాణ- 500 011.
(సి.సి 4) శ్రీమతి. రాజశ్రీ బజజోజి కుటుంబి, భర్త శ్రీ కార్తీ, తండ్రి. శ్రీ. బజజోజి కేవిటి కుటుంబి, నం. 29-140/కె/సి, సైట్ నెం. 59, వార్డు నం. 325/సి, ఎంజిటి రోడ్, వెస్ట్‌మారేడ్‌పల్లి సికింద్రాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 056.
హైదరాబాదులోని వెస్ట్ రీజియన్ (డిఆర్ఓ 2) ప్రొసీడింగ్ ఆర్డర్ నం.ఎ2/433/2024 కేసులో జారీ చేసిన తుదితీర్పుల మేరకు, జారీ చేయబడిన రెవిన్యూ రికార్డులో ప్రస్తుతం మీకు ఉన్న నోటీసు అర్హమైనది. దీని ప్రకారం, రూ. 1,50,21,893.25 (ఒక కోటి యాభై లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల తొంభై మూడు రూపాయలు ఇరవై ఐదు పైసలు మాత్రమే) మెట్రోవాటర్‌కి అదనంగా 13-09-2024 నుండి వసూలు అయ్యే వరకు సంవత్సరానికి 9.70% సాధారణ వడ్డీ (సెంటిమెంట్లో మరియు భవిష్యత్తు వడ్డీతో సహా) మరియు రూ. 2,43,268/- (రెండు లక్షల నలభై మూడు వేల రెండు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) ఖర్చులను-మీరు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ మొత్తం నుండి రూ. 90,00,000/- (తొంభై లక్షల రూపాయలు మాత్రమే) (ఎడ్మిషన్ మరియు పిటిషనర్/ప్రస్తుతానికిచెల్లించబడింది) ఇప్పటికే మరియు చేయబడినందుకు రూపాయ మీకు సర్దుబాటు చేయబడుతుంది.
4. తదుపరి విచారణ తేదీలోపు లేదా అంతకు ముందే, మీ అభ్యంతర వివరాలను అఫిడవిట్ ద్వారా తెలియజేయవలసిందిగా మీకు ఇందుమూలగా ఆదేశించబడ్డారు.
4. తదుపరి చర్యలు మిధ్యాహ్నం 01-09-20265 ఉదయం 10:30 గంటలకు దగిన సంతకం చేసిన అధికార సమక్షంలో హాజరుకావలసిందిగా మీకు ఇందుమూలగా ఆదేశించబడ్డారు.
5. పైన పేర్కొన్న మెట్రోతో పాటు, మీకు మీకు కూడా పెర్కొనబడిన అంశాలు:
(ఎ) ధృవీకరణ పత్రం లేదా అదనపు చర్యలను సంబంధించిన ఈ నోటీసు తర్వాత మెలన్ ప్రారంభమయ్యే కాలానికి పెర్కొనబడిన వడ్డీ.
(బి) ఈ నోటీసు, పారిశుద్ధ్య మరియు ఇతర ప్రభుత్వం జారీకి, అలాగే బజాజ్ మెట్రోవాటర్ వసూలు చేయడానికి చేపట్టిన ఇతర చర్యలుపెట్టిన అంబు అర్థములు, రుసుములు మరియు వ్యయాలు.
ఈ తేదీన నా సంతకం మరియు ప్రొఫెషనల్ సీల్‌తో జారీ చేయబడింది:
07-07-20260. రెవిన్యూ అధికారి,
పిపి డెప్యూటీ కలెక్టర్(రెవిన్యూ), హైదరాబాద్ (డిఆర్ఓ 21)

247 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు

- 15 ఏళ్ల తర్వాత ఇఎస్ఐలో భారీ నియామకాలు
- అందజేసిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో